**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.08-10-2021.**

## రైలు ప్రమాదంలో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించిన పోలీస్ కమీషనర్ గారు

గత కొంత కాలంగా విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీ విరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్ధిక సహాయం ఉండదు కనుక, దీని వలన మరణించిన లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్ధిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్ధిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ ది.28.08.2021వ తేదీన శ్రీ పసుపులేటి బ్రహ్మయ్య, (హెచ్.జి. నెం-450) గారు ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మృతి చెందగా, వారి సతీమణి శ్రీమతి పసుపులేటి దుర్గ గారికి రూ.5 లక్షల నగదు చెక్‌ను ది.08.10.2021వ తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి చేతులమీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరి ప్రశాంతి గారు, హోంగార్డ్సు ఆర్.ఐ. శ్రీ ఎస్.చంద్రమోహన్ గారు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --